



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 13 మే 2025 పేజీలు 8




నర్సుల సేవలు

# అద్వితీయం



- అంకితభావం, కరుణ, సేవల కలయికే నర్సింగ్ వృత్తి
- ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

2లో

సమయస్ఫూర్తే

# ఆపద్బాంధవుడు

- విపత్తు సమయంలో భయపడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలి
- విపత్తు నిర్వహణపై అధికారులకూ అవగాహన కల్పించేందుకే మాక్ డ్రిల్
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



వివరాలు 2లో

అభివృద్ధిలో అధికారుల భాగస్వామ్యం

# అత్యంత కీలకం



- ప్రజలకు పారదర్శకమైన సేవలందించండి
- పీ4 అమలుతో పేదరికాన్ని నిర్మూలిద్దాం
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**ఎన్టీఆర్ జిల్లా/తిరువూరు, మే 12, మేజర్ న్యూస్ :** పేదరికాన్ని సమూలంగా రూపుమాపాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో ప్రవేశపెట్టిన పీ4 విధానం అమల్లో అధికారులు భాగస్వాములై, బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను ఎంపిక చేయడంతో పాటు స్థానిక వనరులను 7

# అంగరంగ వైభవంగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం





**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** వేదాద్రి గ్రామములో పావన కృష్ణానది తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానములో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా స్వస్తిశ్రీ శ్రీ విశ్వావసు సంవత్సర వైశాఖ శుద్ధ చతుర్దశి ఆదివారం అనగా ది.11-05-2025 రాత్రి గం.11.00 లకు ఎదురు కోలోత్సవం, అనంతరం గం.12.00 లకు సర్వాంగ సుందరంగా అలంకరించబడిన పరిమళ పుష్పాలాకృతమై శోభిల్లు కళ్యాణ మండపములో శ్రీ భూనీళ రాజ్యలక్ష్మీ, చెంచు లక్ష్మీ సహిత శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవము శ్రీ పరాంకుశం వాసుదేవా చార్యులు వారి యాజ్ఞికములో, దేవస్థాన ముఖ్య అర్చకులుచే అంగరంగ వైభవముగా జరుప బడినది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కళ్యాణమును వీక్షించినారు. కళ్యాణం అనంతరం తెల్లవారుజామున స్వామి వారికి గరుడవాహన, చలువ-చప్ర వాహన సేవలు నిర్వహించినారు. శ్రీ స్వామి వారి కళ్యాణ కార్యక్రమములో తిరుపతి, దేవదాయ శాఖ, మల్టీ జోన్-2, శ్రీయుత ప్రాంతీయ సంయుక్త కమీషనర్ చంద్ర శేఖర్ ఆజాద్ విచ్చేసి స్వామి వారిని దర్శించుకొనినారు.శ్రీ స్వామి వారి కళ్యాణము వీక్షించుటకు విచ్చేసిన భక్తులందరికి దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణదత్తు శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారి ట్రస్టు, కె.సి.పి. లిమిటెడ్, ముక్త్యాల తరుపున ఉదయం పులిహోర, చక్రపొంగలి పంపిణీ, మధ్యాహ్నం మహాజన అన్నదానము, దేవస్థానము మొత్తము విద్యుద్దీపాలంకరణ, శ్రీ స్వామి వారి కళ్యాణ మండపము అలంకరణ చేయించినారు. శ్రీ స్వామి వారికి, అమ్మవార్లకు పట్టు వస్త్రములు, ముత్యాల తలంబ్రాలు, పూలు, పూల దండలు సమర్పించినారు. రామ్ కో సిమెంట్స్, ధర్మవరప్పాడు వారు అత్యవసర వైద్య సదుపాయం కొరకు ఉచిత మందులు (మెడిసిన్స్) పంపిణీ ఏర్పాటు, సాయంత్రం పులిహోర, చక్రపొంగలి ప్రసాదములు పంపిణీ చేయుట జరిగింది. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ బాబు సమక్షములో దేవదాయ ధర్మదాయ శాఖ తరుపున భక్తులందరికి ఎటువంటి అసౌకర్యము కలుగకుండ తాటియాకు పందిళ్ళు, బయోటాయిలెట్స్ ఏర్పాటు, దుస్తులు మార్చుకొనుటకు అదనపు గదుల ఏర్పాటు, పారిశుధ్యం కొరకు అదనపు పని వారిని నియమించుట, దేవస్థానము వైపు వచ్చు వాహనములు నిలుపుదల చేయుటకు దేవస్థాన ఆర్చి గేటు దగ్గర ఆగ్రోపవర్ ప్లాంట్ స్థలము శుభ్రపరచి స్థలము ఏర్పరుచుట, కృష్ణానదిలో పుణ్యస్నానములు ఆచరించు యాత్రికులకు భద్రత దృష్ట్యా పడవలు, గజ ఈతగాళ్లు, నదిలో ఐరన్ మేష్, జల్లు స్నానములకు ఏర్పాటు చేయుట, మజ్జిగ ప్యాకెట్స్, మంచినీళ్ళ బాటిల్స్ వంటి సకల సదుపాయాలు అందించడం జరిగినది, '2' రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది. జగ్గయ్యపేట నియోజకవర్గము, శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శ్రీ స్వామి వారి కళ్యాణమును తిలకించుటకు విచ్చేసినారు. శ్రీ స్వామి వారి కళ్యాణ కార్యక్రమములో కె.సి.పి నుండి మధుసూదనరావు, పి. రామ్ ప్రసాద్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. పోలీస్, రెవెన్యూ, తదితర ప్రభుత్వ శాఖల వారు సమన్వయముగా వారి సేవలు అందించి శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ కళ్యాణమును విజయవంతము చేసారని తెలియజేయడమైనది.

# ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు పుట్టినరోజు వేడుకలు టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలువురు పార్టీ నేతలు పాల్గొని పల్లా శ్రీనివాసరావు కు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు.. ఈ సందర్భంగా పార్టీ అభ్యున్నతి కోసం పల్లా శ్రీనివాసరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు మండలి రామ్మోహనరావు, పర్చూరి దుర్గాప్రసాద్, బందే రాఘవ, మెగావత్తు గోపి, ఘంటశాల రాజమోహన రావు,షేక్ బాబావలి, చెన్ను గాంధీ,మేడికొండ విజయ్, చెన్ను బాబురావు,గుంటూరు వినయ్, కొండవేటి మధు, దాసినేని శ్రీనివాసరావు,దాసినేని సాంబయ్య, చెన్ను శివాజీ,కోట సాయి, మెగావత్తు గోపి, నాగిడి రాంబాబు,షేక్ ఖలీల్,కొల్లూరి ఇమ్మనియేలు, మైల హరిబాబు, మట్టా విజయ్ ప్రసాద్,కొల్లూరి రాజశేఖర్,కొల్లూరి రాజ్ కమల్,కైతేపల్లి సురేష్,పైడిపాముల రాజశేఖర్, యాసం దానియేలు,కొల్లూరి లంకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి భారీగా వేడి నైవేద్యాలు సమర్పణ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామ దేవతగా పూజలు అందుకుంటున్న పోలాశమ్మ అమ్మవారికి వార్షిక జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని మూడవ రోజైన సోమవారం ఆమె భక్తులు పెద్ద ఎత్తున వేడి నైవేద్యాలు నివేదన చేశారు. భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా 3వేల మం ది భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదాలను అందజేసారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించింది.

# లంకమ్మ జాతరకి పోటెత్తిన భక్తులు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ లంకమ్మ అమ్మవారి నెలజాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. సోమవారం నిర్వహించిన నెల జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని ఘటం బిందె మొక్కుబడులు తీర్చుకునేందుకు భక్తులు ఉదయం నుండి డప్పులు వాయిస్తూ, చిందులు తొక్కారు. అమ్మవారికి ఘటం బిందెలు మొక్కుబడులు చెల్లించుకునే వారు మెడలో గారెలు దండ నెత్తిపై ఘటం బిందె పెట్టుకొని రంగులు చల్లుకొని డప్పు కోలాటాల నడుమ కర్ర సాము నిర్వహిస్తూ అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. జిల్లా నలుమూలల నుండి భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మేకపోతులు కోళ్లను సైతం మొక్కుబడులుగా తీర్చుకున్నారు. సాయంత్రం భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాస్ స్వయంగా పర్యవేక్షించగా ఏ విధమైన అల్లర్లు జరగకుండా డి.ఎస్.పి నేతృత్వంలో సీఐ పర్యవేక్షణలో ఎస్సై ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద నెల జాతర మహోత్సవం ప్రశాంతంగా జరిగింది.

## రేర్ రాబిట్ నుంచి రేర్'జ్ బై ప్రీమియం లెదర్ స్లిప్-ఆన్ ఫర్ మెన్



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతీయ పాదరక్షల మార్కెట్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాన్ని లక్ష్యంగా చేసుకుంటూ, రేర్'జ్ బై రేర్ రాబిట్ తమ మొదటి ఓపెన్ ఫుట్‌వేర్ కేటగిరీ ప్రీమియం లెదర్ స్లిప్-ఆన్స్ ఫర్ మెన్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రారంభ విడుదలలో బేజ్ (తేలిక పాటి గోధుమ రంగు), బోర్డో (గాఢ ఎరుపు), సిల్వర్ (వెండి రంగు), బ్లాక్, శాండ్ (ఇసుక రంగు), టాన్ (లేత కాఫీ రంగు), నేవీ (గాఢ నీలం) వంటి అనేక రంగుల్లో అందుబాటులో ఉన్న ఐదు ప్రత్యేక స్టైల్‌లు ఉంటాయి. ఇవి నిజమైన లెదరుతో తయారు చేయబ డి, ప్రత్యేకంగా రూపొందించిన ఎర్గనామిక్ సోల్స్‌తో వస్తాయి. ఈ స్లిప్పర్లు రేర్'జ్‌కు ప్రత్యేకత కలిగిన డిజైన్ శైలిని, ప్రతి రోజు ఉపయోగించే క్యాజు వల్ లైఫ్ స్టైల్‌కు అవసరమైన సౌకర్యంతో సమ్మిళితంగా అందిస్తాయి.

## టాలీ ప్రైమ్ 6.0 2 ప్రారంభించిన టాలీ సొల్యూషన్స్

**విజయవాడ మేజర్ న్యూస్ :** టాలీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, భారతదేశంలో బిజినెస్ ఆటోమేషన్ సాఫ్ట్వేర్ యొక్క ప్రధాన ప్రొవైడర్, చిన్న, మధ్య తరహా కంపెనీల ఆర్థిక కార్యకలాపాలను సరళీకృతం చేయడానికి, కనెక్ట్ చేయబడిన బ్యాంకుల అనుభవం ద్వారా వాటిని సజావుగా చేయడానికి రూపొందించిన దాని తాజా వెర్షన్, టాలీ ప్రైమ్ 6.0ను అందిస్తుంది. ఈ అధునాతన అప్డేట్ కంపెనీలు, అకౌంటెంట్ల కోసం బ్యాం కింగ్ సయోధ్య, బ్యాంకింగ్ ఆటోమేషన్, ఆర్థిక నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుంది. ఎలక్ట్రానిక్ ఇన్వాయిస్, ఎలక్ట్రానిక్ బిల్లుల ఉత్పత్తి, జీఎస్టీ నెరవేర్పు వంటి అనుసంధాన సేవల పంపిణీలో అనుభవం ఆధారంగా, ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ సామర్థ్యాలతో అనుసంధానించడానికి, సమానంగా లేకుండా సరళతతో పనిచేయడానికి వీలు కల్పించడం పట్ల టాలీ నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

## మహాబోధి విహార్‌లో బుద్ధజయంతి వేడుకలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** బుద్ధుని 2569 జయంతి వేడుకలు సోమవారం పాగోలు మహాబోధి విహార్ లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ఆవరణలోని బోధి విహార్లో బౌద్ధ సంప్రదాయం ప్రకారం బౌద్ధ ఉపాసకులు చోడాబత్తిన ఆదినారాయణ పూజలు చేశారు. ఎమ్మెల్యే తనయుడు, యువనేత మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని బుద్ధునికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎస్ఐ పివిస్, సుబ్రహ్మణ్యం, ప్రముకులు శీలం అశ్వినీకుమార్, ప్రిన్సిపాల్ జి. మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపాల్ అప్పలనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ అందించిన చీరలను అతిథుల చేతులమీదుగా పాఠశాల సిబ్బందికి పంపిణీ చేశారు.

## వ్యభిచార గృహంపై దాడి.. ఇద్దరు నిందితుల అరెస్ట్



**నందివాడ, మేజర్ న్యూస్:** వ్యభిచార గృహంపై దాడి నిర్వహించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన రూరల్ ఎస్సై యన్. చంటి బాబు వివరాల్లోకి వెళ్తే గుడివాడ రూరల్ మండలం, వలివర్తిపాడు గ్రామ పరిధిలో గల అరుంధతి కాలనీలో ఒక గృహంలో వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్నారు అనే సమా చారం రాగా సోమ వారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో గుడివాడ తాలూకా ఎస్ఐ నంబూరి చంటి బాబు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తన సిబ్బందితో కలిసి మధ్యవర్తుల సమక్షంలో రైడ్ చేసి వ్యభిచార గృహ నిర్వాహకులు కొండ్రు నాగ జ్యోతి భర్త లాజర్, (35), అరుంధతి కాలనీ, గుడివాడ రూరల్, రావడి శ్రీనివాస్ తండ్రి నాగేశ్వరరావు, (25), శ్రీకాళహస్తి కాలనీ, గుడివాడ రూరల్ అను వారిని, ఒక మహిళ (బాధితురాలు), ఒక విటుడ్ని అదుపులోకి తీసుకోవడమైనది, దర్యాప్తు ప్రారంభించిన గుడివాడ రూరల్ సిఐ ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వర రావు కోర్టు వారు ముందు హాజరపరచగా ముద్దాయిలకు 14 రోజుల రిమాండ్ విధించారు.

## నిభానుపూడిలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ



పామర్రు మే 12 మేజర్ న్యూస్: పామర్రు మండలం పరిధిలోని నిభానుపూడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ఉప ప్రధాని, దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు విద్యావంతులుగా ఎదగాలని కోరారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులైనప్పుడే ఆర్థికంగా, సామాజికంగా నిలబడగలుగుతారని పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కుమార్ రాజా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కుమార్ రాజాకు ఘన స్వాగతం పలికారు.

## శ్రీరాంపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రెడ్డిగూడెం, మే 12, మేజర్ న్యూస్: మండల పరిధిలోగల శ్రీరాంపురంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను చిన్ని వెంకటేశ్వరరావుకి 38700/-, విస్సంపల్లి సుందరావుకి 40350/- నాదెళ్ల చెన్నకేశవరావు, సర్పంచ్ శ్రీనివాసరరావు, కలిసి సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మా కుటుంబానికి ఆర్థికంగా గణనీయమైన సహాయంగా నిలిచిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మాకు చెక్కు అందించినందుకు శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సంక్షేమ కార్యక్రమం ద్వారా మా బాధలను తీరుస్తూ, కొత్త ఆశను నింపారు. ముఖ్యమంత్రికి,, మద్దతుగా నిలిచిన మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి కి తెలు గుదేశం కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి మా మనస్ఫూర్తి ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబాబు,చావా భాస్కరరావు, డేవిడ్, తిరపతిరావు, సత్యనారాణ పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



గన్నవరం, మే 12, మేజర్ న్యూస్ : గన్నవరం గాంధీ చౌక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వ ర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచండ భానుడి ఉగ్రరూపంతో అల్లాడిపోతున్న ప్రజల దాహర్తి తీర్చాలనే ఉద్దేశంతో దాతలు కర్రా ఝాన్సీ లక్ష్మీబాయి జ్ఞాపకార్థం ఆమె భర్త ఉపాధ్యాయులు కర్రా వరప్రసాద్ మజ్జిగ పంపిణీ చేయటకు ముందుకు వచ్చారు. మజ్జిగ పంపిణీ చేసిన దాత కర్రా వరప్రసాద్‌ను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ధన్యవాదాలు తెలియజేశారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి ఎండలు విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండా ప్రజలు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు మజ్జిగ పంపిణీ చేశామన్నారు..మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణ మూర్తి, సంయుక్త కార్యదర్శి వీసం ప్రసాదరావు, సభ్యులు గన్నే వెంకట్రావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎంపికి కృతజ్ఞతలు తెలిపిన బండి రామకృష్ణ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం నాయర్ బడ్డి సెంటర్ ఆర్కే ఫ్యామిలీ రెస్టారెంట్ ఎదురు సందులో నూతనంగా నిర్మించిన వారి స్వగృహంలో కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ కమిటీ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించిన సందర్భాన్ని పురస్కరించుకొని బండిరామకృష్ణ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరికి పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, గల్లా తిమోతి, బొమ్మసాని నరేష్,తోటరాజేష్,కొల్లేపల్లి గణేష్,సాయి, మంత్రి వృద్వి తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయానికి అర్జీలు పరిష్కరించాలి



### జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు

మచిలీపట్నం మేజర్ న్యూస్ : తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ మీ కోసం కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను నిర్ణీత సమయానికి పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశపు మందిరంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే స్వాతి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కుముదిని సింగ్‌లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రస్తుతం అందుకున్న అర్జీలతోపాటు వివిధ శాఖల వద్ద పరిష్కరించాల్సిన గతంలోని కొన్ని అర్జీలు పెండింగ్లో ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రక్తహీనత, తలసేమియా బాధితులతో పాటు గర్భిణీ స్త్రీలకు అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందించేందుకు, అవసరమగు రక్తాన్ని సేకరించేందుకు నియోజకవర్గాల వారీగా మండల స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వివిధ శాఖల్లో పెండింగ్ కోర్టు కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచిస్తూ, అవసరమైన వాటికి సకాలంలో కౌంటర్ దాఖలు చేయాలని చెప్పారు. గుడివాడలోని ఒక ప్రముఖ కళాశాలలో ఎంబీఏ చదువుతూ కుటుంబ, ఆర్థిక సమస్యల కారణంగా చదువును కొనసాగించలేకపోయానని, అయితే 2020వ సంవత్సరంలో అడ్మిషన్ సమయంలో తన వద్ద నుంచి తీసుకున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్లను పూర్తి ఫీజు కట్టకుండా ఇవ్వమంటున్నారని, తన ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇప్పించవల సిందిగా పెదపారుపూడి మండలం, మహేశ్వరపురం గ్రామానికి చెందిన సిహెచ్ శ్యామంత్ అర్జీ సమర్పించారు. గ్రామంలోని పంట బోదెలను యంత్రాల ద్వారా తవ్వి మట్టిని సొమ్ము చేసుకుంటున్నారని, యంత్రాలతో కాకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పూడికతీత పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం మండలం, గుండుపాలెం గ్రామానికి చెందిన పలువురు విన్నవించారు. మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారి 65 నుంచి మొవ్వ మండలం, నిడుమోలు గ్రామానికి సర్వీస్ రోడ్డు, డ్రైనేజీని నిర్మించాలని కోరుతూ గ్రామస్తులు అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డిపిఒ జే అరుణ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సిపిఓ భీమరాజు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి

### జేసీ గీతాంజలి శర్మ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : వచ్చే మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వేసవి వడగాలుల దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే మూడవ శనివారం స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ ఎవేసవి వడగాలుల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు ప్రజలందరికీ వివరించాలన్నారు. వడగాలుల వలన ఏ ఒక్కరూ చనిపోరాదన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ రోజున గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికులు తదితరులతో సమావేశం నిర్వహించి వారికి వేసవి వడగాలుల దృష్ట్యా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు వివరించాలన్నారు. వారు చేయవలసిన పనులు చేయకూడని పనులు ఏమిటో స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను కూడా సిద్ధం చేసి ఆ రోజున ప్రజలందరికీ పంపిణీ చేయాలన్నారు. పిల్లలు వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకలను ప్రత్యేకించి వడగాలుల బాధితుల కోసం కేటాయించాలన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాల్లోనూ ముఖ్యమైన ప్రదేశాలలో చలివేంద్రాలను నిరంతరం నడపాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా, డి ఆర్ డి ఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ఠ, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డిపిఓ అరుణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్లవేళలా అండగా కృష్ణా జిల్లా పోలీస్ శాఖ

### జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ప్రజలకు మరింత చేరువగా వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, చట్ట పరిధిలో విచారణ జరిపి వాటికి అనుగుణంగా త్వరితగతిన పరిష్కారం అందించడం జరుగుతుంది. బాధితులకు ఎల్లవేళలా కృష్ణా జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుంది. సామాన్య ప్రజలు వారి దైనందన జీవితంలో ఎదుర్కొనే సమస్యలను పోలీసు వారి దృష్టికి తీసుకువస్తే చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి పరిష్కారం అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు, అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టంలో జిల్లా నలుమూల నుండి వివిధ రకాల సమస్యలతో జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి, మీ సమస్యపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. తక్షణమే ఆ ఫిర్యాదును గూర్చి సంబంధిత పోలీస్ అధికారులకు బదిలీ చేసి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు.



## సాయి మందిరం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పమిడిముక్కల మే 12 మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 18వ వార్షికోత్సవ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ యాదవ్ తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో పామర్రు పేరుతో ప్రజా వేదిక నిర్వహణ





### గ్రామంలో సమస్యల పరిష్కారం పై చర్చ...

### గతంలో పల్లెనిద్రలో వచ్చిన సమస్యల పరిష్కారం పై ఎమ్మెల్యే వివరణ

**పామర్రు మే 12 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో సోమవారం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రగతి పథంలో పామర్రు అనే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారంలోకి వచ్చిన గత పది నెలల కాలంలో నియోజవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సమీక్ష నిర్వహించారు. అలాగే ప్రత్యేకంగా కురుమద్దాలి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులపై ఆయన చర్చించారు. ఎన్నికల ముందు పల్లెనిద్ర కార్యక్రమం లో భాగంగా తాను చేపట్టిన యాత్రలో ప్రతి గ్రామం నుండి తనకు వచ్చిన సమస్యలపై దశలవారీగా ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా గ్రామస్తులకు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఇదేవిధంగా ప్రగతి పథంలో పామర్రు పేరుతో అధికారులతో కలిసి ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆయా గ్రామాల్లో అందిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే గ్రామంలో పలు సిసి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ఇతర అభివృద్ధి పనులకు కూడా త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, గ్రామ సర్పంచ్ గోట్రు భారతి, పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీదాసు, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కుమార్ రాజాను గ్రామ సర్పంచ్ గోట్రు భారతి, పంచాయతీ కార్యదర్శి ఎన్.ఎస్.ఎస్. అంజనాదేవి లు ఘనంగా సత్కరించారు. పామర్రు నుండి ఆయన భారీ ర్యాలీతో దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ కురుమద్దాలి గ్రామానికి విచ్చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన గ్రామంలో పల్లెనిద్ర చేశారు.



## స్వామివారిని దర్శించుకున్న బోడే రామచంద్ర యాదవ్

**జగ్గయ్యపేట మే 12 మేజర్ న్యూస్ :** ఎంతో చారిత్రకంగా పేరు ప్రఖ్యాతలు కలిగిన వేదాద్రి గ్రామంలో వేంచేసిన యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన బోడె రామచంద్ర యాదవ్ కు బీసీ సంఘాలు,యాదవ సంగీయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం లోని స్వామివారిని సందర్శించారు. అనంతరం అర్చక స్వాములు బోడె రామచంద్ర యాదవ్ కు స్వామివారి శేష వస్త్రములు, ప్రసాదములు అందజేశారు.ఎంతో పరమ పవిత్రత కలిగినశ్రీ జ్వాల సాలగ్రామ వీర యోగా నంద లక్ష్మీనరసింహ స్వామివారినీ పంచ నరసింహ నరసింహ క్షేత్రములలో ఒకటైన వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారు భక్తుల పాలిట కల్పవృక్షంగా కోరిన కోరికలు తీర్చుతూ అనారోగ్యంగా గాని అప్పుల పరంగా గాని ఇబ్బంది పడుతున్న భక్తులను అక్కున చేర్చుకునే స్వామి వారు శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారు అలాంటి స్వామివారిని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతమని భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కలయికగా బీసీ యాదవ సోదరులు మాజీ జెడ్పిటిసి చల్లా దుర్గా వైకుంఠరావు, ప్రముఖ న్యాయవాది జూన్ బోయిన శ్రీనివాసరావు, ఆనంగి శ్రీనివాస్, జవ్వా జి రాజు, గుమ్మా శివకృష్ణ, చిలికేష్ నరేష్,వెంకటేష్ జవ్వాజి స్వామి, జవ్వాజి వెంకయ్య సర్పంచి గుడారి పేరయ్య మాజీ ఎంపీటీసీ ఆవుల రామారావు తదితరులు స్వామివారి దర్శనానికి వచ్చినటువంటి రామచంద్ర యాదవ్ కు ఘన స్వాగతం పలికినారు.

## వైసీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన వైసీపీ శ్రేణులు




**జగ్గయ్యపేట, చిల్లకల్లు,మేజర్ న్యూస్ :** చిల్లకల్లు గ్రామంలో గత రెండు రోజుల క్రితం మాజీ మంత్రి బిసి మహిళ నాయకురాలు విడుదల రజిని పై సీఐ వ్యవహరించిన తీరుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ మహిళలు తో కలిసి నియోజకవర్గ ఇన్ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావుతీవ్రంగా ఖండించారు. తన్నీరు నాగేశ్వరరావు విడుదల రజిని సీఐనీ కేసు ఏంటో చెప్పండి అంటూ అడుగుతున్నా పక్కకి తోసేయడం, ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం దారుణం.మహిళ అని కూడా చూడకుండా నడివీధిలో ఇలా అవమానించడం అత్యంత హేయం.రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పాయి కూటమి పాలనలో మహిళలకు రక్షణ లేదు.చట్టాలను కాపాడాల్సిన పోలీసులే అనుచితంగా వ్యవహరిస్తున్నారు.రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పనితీరు దారుణంగా తయారైంది.వ్యవస్థలను చంద్రబాబు నిర్వీర్యం చేశారు.ఏడాది పాలనంతా రాజకీయ కక్షలకే సరిపోయింది. రా ష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిలో ఒక్క అడుగూ పడలేదు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. ప్రభుత్వ చేతకానితనాన్ని ప్రశ్నిస్తున్న వైయస్సార్సీపీ నాయకులు, కార్య కర్తలను నోళ్లు మూయించడానికి, రాజకీయ కక్షసాధింపు చర్యలకు పోలీసు వ్యవస్థను విచ్చలవిడిగా వాడుకుంటున్నారు.కొంతమంది పోలీసులు టీడీపీ నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి చట్టాలను అతిక్రమిస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి. కొంతమంది పోలీసుల ప్రవర్తన రౌడీలకన్నా దారుణంగా మారింది. కోర్టులు పదేపదే మొట్టికాయలు వేస్తున్నా పోలీసుల ప్రవర్తనలో మార్పు రావడం లేదు.మహిళల విషయంలో పోలీసుల ప్రవర్తన మరింత దారుణంగా ఉంది.సూపర్ సిక్స్ అని పథకాల అమలు చేయలేదు పథకాల గురించి అడిగిన సామాన్య ప్రజలపై తప్పుడు కేసులు.ఇంకా ఎన్ని రోజులు ఈ రెడ్ బుక్ రాజ్యాంగం తో ప్రవర్తిస్తారు, ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు, ఇకనైనా పాలనలో మార్పు రావాలి లేని పక్షంలో ప్రజలే బుద్ధి చెప్తారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నరసింహారావు, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు కనకాల రమేష్, జిల్లా కార్యదర్శిలు మాతంగి నాగబాబు, వేముల మల్లేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్ జున్నీసా- పఠాన్ ఫిరోజ్ ఖాన్, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జవ్వాజి నరసింహారావు, నియోజకవర్గ మహిళా విభాగా అధ్యక్షురాలు చల్లా సుశీల, గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల రాంబాబు, కరిసే ఇజ్రాయిల్, శీలం ప్రభాకర్, న్యాయవాది శివరాత్రి పృథ్వీరాజ్, మెండెం రామారావు, అన్నా బత్తుల శ్రీనివాసరావు, మండపు జగదీష్, గొర్రెపాటి బుల్లయ్య, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, షేక్ ఇమ్రాన్ పాషా, కాకనబోయిన నాగరాజు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చిచ్చు రేపిన నామినేటెడ్ పోస్టుల భర్తీ



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** టీడీపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ చిచ్చు రాజేసింది. మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్‌కు జరిగిన అన్యాయంపై తెలుగు తమ్ముళ్లు మండిపడ్డారు.ఆప్కాబ్ ఛైర్మన్ పదవిపై రఘురాం ఆశలు పెట్టుకోగా, ఆప్కాబ్ ఛైర్మన్ పదవి ఆయనకు ఇవ్వకపోవడంపై జగ్గయ్యపేట టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగ్గయ్యపేటలోని ఓ ఫంక్షన్ హాలులో నెట్టెం రఘురాం అనుచరులు, టీడీపీ నేతలు సమావేశమయ్యారు.టీడీపీ ఆవిర్భావం నుంచి నెట్టెం రఘురాం పార్టీ కోసం పని చేశారని.. కేడీసీసీ ఛైర్మన్ పదవి ఇచ్చి ఆయన స్థాయిని తగ్గించారని, నేడు ఆప్కాబ్ ఛైర్మన్ పదవి ఇవ్వకుండా అవమానపరిచారంటూ టీడీపీ నేతలు మండిపడ్డారు. నలభై ఏళ్లుగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో టీడీపీని కాపాడుకుంటూ వచ్చారు. అలాంటి నెట్టెం రఘురాంకు పదవి ఇవ్వకుండా చేయడం బాధాకరమన్నారు.2024 ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలో అన్ని స్థానాలు గెలవడం వెనుక నెట్టెం కృషి ఎంతో ఉంది. 1995లో టీడీపీ సంక్షోభ సమయంలో చంద్రబాబు వెంట నిలబడిన వ్యక్తి నెట్టెం రఘురాం. రెండు సార్లు పార్టీ గెలుపు కోసం తన సీటును త్యాగం చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డాక సముచిత స్థానం కల్పిస్తామని చెప్పి చంద్రబాబు ఇచ్చిన మాట మర్చిపోయారు. తక్షణమే రఘురాంకు ఆప్కాబ్ ఛైర్మన్ లేదా రాష్ట్రస్థాయి పదవి ఇవ్వాలి. పార్టీలో సీనియర్ కార్యకర్తలకు, నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వకపోతే తెలుగుదేశం పార్టీ మనుగడ కష్టం" అంటూ ఆ పార్టీ నేతలు తేల్చిచెప్పారు.

## సేవా నిరతికి స్ఫూర్తి నర్సులే...

### కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సేవా నిరతికి స్ఫూర్తి నర్సులే అని, ఆరోగ్యకరమైన ప్రపంచం నర్సుల వల్లే సాధ్యమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భముగా సోమవారం డా. బిఆర్ అంబేద్కర్ అకడమిక్ బ్లాక్ ప్రథమ చికిత్సా కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిస్సా స్ఫూర్తి తో మన దేశంలో ఎంతోమంది యువతులు, మహిళలు నర్సింగ్ ఉద్యోగం ను ఎంచుకోవడం జరుగుతుందన్నారు. కేరళ రాష్ట్రం నుండి ఎంతోమంది నర్సింగ్ వృత్తిని ఎంచుకొని ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. తొలుత ప్రథమ చికిత్స కేంద్రంలో నర్స్ గా సేవలు అందిస్తున్న పద్మజ ను ఉపకులపతి ఆచార్య కె రాంజీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభగల విద్యార్థినులకు పురస్కారం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ కపుల్స్ మచిలీపట్నం వారి ఆధ్వర్యంలో సోమవారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ పెళ్లిరోజు సందర్భంగా రామానాయుడు పేట లేడియాంప్తుల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎ.బాలత్రిపురసుందరి ఎమ్. పి. సి 980/1000 జిల్లా మొదటిస్థానం,ఎమ్. గాయత్రి ఎం ఎల్ టి ఒకేషనల్ 988/1000రాష్ట్ర రెండవ స్థానం వీరిద్దరికీ వాసవి క్లబ్ తరఫున దాతల సహకారంతో ఒక్కొక్కరికి 2500 రూపాయలు నగదు 3డ్రెస్సులు, ఒక గిఫ్ట్ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలేజీ డీ ఐ ఈ ఓ సాల్మన్ రాజు, ప్రిన్సిపాల్ వి.సుందర లక్ష్మి, కాలేజీ అధ్యాపకులు లంకిశెట్టి హరిబాబుకు వాసవి క్లబ్ తరఫున ప్రత్యేక ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐపీసీ ఎండూరి సురేష్, ఆర్ ఎస్ అన్నం అశోక్, ప్రెసిడెంట్ జె.రాంబాబు సెక్రటరీ, జయవరపు ప్రసాద్, వాసవి క్లబ్ కపుల్స్ సెక్రటరీ తమ్మన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మోదుమూడి గ్రామ దేవతగా పూజలు అందుకుంటున్న ఎల్లమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాన్ని భక్తులు పెద్ద ఎత్తున కోలాహలంగా నిర్వహించారు. సోమవారం అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి అనంతరం ఆలయ జాతర మహోత్సవాన్ని ప్రారంభించగా భక్తులు తరలివచ్చి మొక్కుబడులు చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులైన బచ్చు రఘునాథ ప్రసాద్ డివి సుబ్బారావు ఆంజనేయులు వరప్రసాద్ పున్నయ్య గోపాలకృష్ణ సీతారామాంజనేయులు దామోదర్ రావు రామాంజనేయులు తులసీ కృష్ణ లతోపాటు పలువురు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగు రంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## ఫోక్సో కేసులో ముద్దాయికి ఆరు నెలలు జైలు

బంటుమిల్లి మేజర్ న్యూస్: మైనర్ బాలికను వేధించిన వ్యక్తికి మచిలీపట్నం స్పెషల్ ఫోక్సో కోర్టు మెజిస్ట్రేట్ గాజుల వెంకటేశ్వర్లు ఆరు నెలలు జైలు శిక్ష 6వేలు జరిమానా విధించి సోమవారం తీర్పు ఇచ్చారు. బంటుమిల్లి మండలం ములపర్రు గ్రామానికి చెందిన ఈద ప్రమోద్ పై నేరం రుజువు కావడంతో శిక్ష విధించినట్లు స్థానిక ఎస్సై గణేష్ కుమార్ వెల్లడించారు.

## ప్రతి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందించాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించడంతో పాటు, వాటికి శాశ్వత పరిష్కారం కనుగొనడంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 13 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 5, ఇంజనీరింగ్ 2, రెవెన్యూ సంబంధించినవి 2, వైద్య & ఆరోగ్యం 3, పిఐ యుసిడి సంబంధించినవి 1 మొత్తం కలిపి 13 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ సూర్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 43 మంది వ్యక్తులకు జరిమానా

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం 6వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 43 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను రైల్వే కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.ఎస్.శర్మ మొత్తం 43 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

# కనుల పండుగగా స్వామివారి కళ్యాణం





అవనిగడ్డ, మేజర్ న్యూస్ : భూనీలా, రాజ్యలక్ష్మి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారి కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. దివి పార్థ వెంకటరామ శ్రీనివాసాచార్యులు బ్రహ్మత్వంలో పోతరాజు పవన్ కుమార్ సుమిత్ర దంపతులు కళ్యాణకర్తలుగా వ్యవహరించి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.తొలుత ధర్మకర్తల స్వగృహం నుండి స్నాతకపు కావడి తీసుకుని వచ్చి జగజ్యోతి ప్రజ్వలన అనంతరం పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తె తరపున వారు కోలాహలంగా జరిగిన ఎదురు కోలు ఘట్టానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం తిరుమల తిరుపతిలో జరిగే పద్ధతిలో అర్చక స్వాములు నిర్వహించగా వందలాది మంది భక్తులు నేత్రానందంగా స్వామివారి కళ్యాణం తిలకించారు. అనంతరం తీర్థప్రసాదాలను వితరణ జరుపగా ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# డోకిపర్రు హైస్కూలులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : శ్రీ వీరమాచనేని వెంకట గంగాధరరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల డోకిపర్రు నందు 1989- 91 సంవత్సరాలలో 9వ,10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సదరు పాఠశాల ప్రాంగణంలో సోమవారం జరిగింది. 34 వసంతాల తర్వాత ఏర్పాటుచేసిన ఈ ఆత్మీయ సమ్మేళనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 40 మంది విద్యార్థిని విద్యార్థులు ఫ్యామిలీతో, పిల్లలతో కలిసి రావటం ఎంతో భావోద్వేగమైన పరిస్థితి నెలకొన్నది. ఎందుకంటే ఇందులో కొంతమంది వాళ్ళ పిల్లలకి,పెళ్లిళ్లు చేశారు. కొందరైతే మనవళ్లు, మనవరాళ్లతో రావటం చాలా సంతోషకరమైన వాతావరణం ఏర్పడిందని చెప్పవచ్చు. వచ్చిన మాస్టారులలో పాఠశాలలో పనిచేసిన వీర రాఘవచారి, స్వర్ణలత, సరళా దేవి, కిషోర్ కుమార్, పాఠశాలలో ఇన్చార్జిగా ఉన్న నరేష్ అటెండ్ అవ్వటం సంతోషదగ్గ విషయమని చెప్పవచ్చు. ఇందులో ఉదయం నుండి సాయంత్రం వరకు దగ్గరుండి సమావేశాన్ని నడిపించిన డాక్టర్ మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ 34 సంవత్సరాలు క్రితం మా జీవితానికి ఇదే పాఠశాలలో పునాదులు వేసుకొని, మేమున్న ప్రదేశాలలో ఇక్కడ నేర్చుకున్న విషయాలని నెమరు వేసుకుంటూ, నేను కూడా ఉపాధ్యాయ వృత్తిలోనే ఉంటూ సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి అనేకమంది విద్యార్థులకు సహాయం చేస్తున్నానని, మా గురువుల చెప్పిన విషయాలను తూ.చా. తప్పకుండా పాటిస్తూ, ఇక రాబోయే కాలంలో కూడా ఉంటామని తెలియజేశారు. హైదరాబాద్ నుండి వచ్చిన టీవీ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదవటం ఎంతో సంతోషం అని , ఈరోజు మేము ఈ విధంగా ఉన్నామంటే మా గురువులు వేసిన బాటలే అని తెలియజేశారు. గొంతు పులి నాగజ్యోతి మాట్లాడుతూ నాకు స్వర్ణలత గారి ఇన్స్పిరేషన్ తోనే ,నేను కూడా టీచర్ని అవ్వాలని నిర్ణయం తీసుకొని, ఆవిడ చెప్పిన మాటలు నెమరు వేసుకుంటూ మా పిల్లలకు బోధిస్తున్నానని, సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ విధంగా చాలామంది వారి యొక్క అనుభవా ల్ని పంచుకున్నారు. కానీ కొంతమంది బరువైన హృదయాలతో మేము వెళు _న్నామని తెలియజేస్తూ అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది. మేము చదువుకున్న రోజులలో డోకిపర్లో ట్యూషన్ మాస్టారుగా పనిచేసిన, విజయవాడలో ప్రస్తుతం బయాలజికల్ సైన్స్ మాస్టారుగా పనిచేస్తున్న వీటీఆర్ నెహ్రూ కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావడం గమనార్హం. మునిపల్లి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్ఫూర్తిని రగిలించే ఇగ్నైట్

**ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమం**

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా కౌన్సెలింగ్ సేవలు**

**ప్రజల వినూత్న ఆలోచనల డాక్యుమెంటేషన్ సెంటర్‌గా కూడా ఇగ్నైట్ సేవలు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 12, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను చేరుకునేందుకు జిల్లాస్థాయిలో ఇగ్నైట్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ ప్రాంగణంలో ఇగ్నైట్ (ఐ – సమాచారం కోసం, జి – వృద్ధి ద్వారా, యన్ – పెంపకం, ఐ – ఆదాయాన్ని పెంచే ఆవిష్కరణ, టి – సాంకేతికత, ఈ– వ్యవస్థాపకులను ప్రోత్సహించడం) సెల్‌ను ప్రారంభించారు. ఈ ప్రత్యేక సెల్ ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవలపై అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దార్శనిక ప్రణాళికపై సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు వివిధ శాఖల మధ్య సమన్వయ సాధనకు ఈ సెల్ దోహదం చేస్తుందన్నారు. ఒక కుటుంబం– ఒక పారిశ్రామికవేత్త సాకారం దిశగా ఔత్సాహికులను సరికొత్త ఆలోచనలతో పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ సెల్ అవసరమైన సహాయసహకారాలు అందిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వాటికోసం దరఖాస్తు చేసుకోవడంలోనూ తోడ్పడుతుందన్నారు. ఇందుకోసం ప్రత్యేక కౌన్సెలింగ్ సిబ్బంది ఉంటారన్నారు. సమాచారాన్ని అందించే కరపత్రాలతో పాటు వివిధ దరఖాస్తులు కూడా ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు. రోజుకో డిపార్ట్మెంట్ ఇగ్నైట్ స్టాల్‌ను ఏర్పాటుచేస్తుందని, ఆ శాఖ కార్యకలాపాలతో పాటు ఆ శాఖ పరిధిలోని పథకాలు, కార్యక్రమాలపైనా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఆర్థికంగా, సాంకేతికంగా, మార్కెటింగ్ పరంగా చేయూతనివ్వనున్నట్లు వివరించారు. ప్రజల నుంచి వచ్చే కొత్త ఆలోచనలను సరైన విధంగా నమోదు చేసే డాక్యుమెంటేషన్ సెంటర్‌గా కూడా వ్యవహరిస్తుందని.. ఈ ఆలోచనలపై శాఖల సమీక్షా సమావేశాల్లో చర్చించి, నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. తొలిరోజు వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయం, రైతు సాధికార సంస్థ స్టాళ్లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి పాల్గొన్నారు.

# ఆలకించారు.. ఆపన్నహస్తం అందించారు..





## దివ్యాంగునికి గంటలోనే ట్రై సైకిల్ పంపిణీ

## ఆనందబాష్పాలతో కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 12, మేజర్ న్యూస్ :** దివ్యాంగుని వద్దకే వెళ్ళి సమస్యను ఆలకించి పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గంటలోపే అమలుచేసి దివ్యాంగుని కోరికను నేరవేర్చి మానవత్వాన్ని చాటుకున్న జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో అనుకోని సంఘటన జరిగింది. అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో పౌరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలా ఉండాలి అనే అంశంపై నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ముగించుకుని తిరువూరు పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చూపులు తనవైపు దీనంగా చూస్తున్న దివ్యాంగునిపై పడ్డాయి.. ఆయనకు రెండు కాళ్ళు పనిచేసే స్థితిలో లేవు. కలెక్టర్ వద్దకు నేరుగా వచ్చి సమస్యనూ చెప్పుకోలేని దీనస్థితి. దీంతో కలెక్టరే స్వయంగా దివ్యాంగుడు కూర్చున్న చోటికి వెళ్లారు. మోకాళ్ళపై కూర్చున్నారు. ఆశగా చూస్తున్న దివ్యాంగుడిని చిరునవ్వుతో పలకరించి, ఎక్కడి నుంచి వచ్చారు... ఏమిటి పరిస్థితి.. ఎందుకోసం వచ్చారు అని అడిగారు. కలెక్టర్ ప్రశ్నలు విన్న దివ్యాంగుడు కన్నీటి పర్యంతమయ్యాడు. విజయవాడ పటమట 10వ డివిజన్‌కు చెందిన గద్దె తంబి తన చేతిలో ఉన్న ఆధార్ కార్డు, తన వికలాంగత్వాన్ని నిర్ధారణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ఇచ్చిన ధ్రువీకరణ పత్రం కలెక్టర్‌కు చూపిస్తూ తనకు ఉపాధి ఏమీ లేదని, నడవలేని స్థితిలో ఉన్నానని తనకు ట్రై సైకిల్ సమకూరిస్తే దాంతో జీవిస్తానని కలెక్టర్ డా. జి.లక్ష్మీశను అభ్యర్థించారు. కలెక్టర్ ఆ వికలాంగుడు ఇచ్చిన పత్రాలను పరిశీలించి, తప్పకుండా సమస్యను ఈ రోజే పరిష్కరిస్తానని ఆధైర్య పడవద్దని ధైర్యంతో బ్రతుకు బాటలో ముందుకు వెళ్ళాలని భుజంతట్టి తిరువూరు పర్యటనకు బయలుదేరారు. వెంటనే దివ్యాంగుడు కోరిన విధంగా మూడు చక్రాల వాహనాన్ని తక్షణం సమకూర్చాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దివ్యాంగుని విజ్ఞప్తిపై ప్రత్యేక శ్రద్ధపెట్టిన జిల్లా కలెక్టర్.. మార్గమధ్యంలో దివ్యాంగునికి మూడు చక్రాల వాహనం సమకూర్చడంపై జిల్లా రెవెన్యూ అధికారి దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులను ఆరా తీయడంతో సరిగ్గా గంటలోనే దివ్యాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కామరాజు మూడు చక్రాల వాహనాన్ని సమకూర్చగా.. జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీనరసింహం గద్దె తంబికి అందజేశారు. ఒక దివ్యాంగుడు తనకు దారి చూపాలని దీనంగా అడిగిన అభ్యర్థన కలెక్టర్ గుండెల్ని పిండేసింది. ఇటువంటి వారికి చేసే సేవ విధి నిర్వహణలో భాగమే అయినా.. మానవత్వంతో స్పందించే గుండె కూడా ఉండాలి కదా. సరిగ్గా అటువంటి హృదయం కలిగిన కలెక్టర్‌కు మూడు చక్రాల వాహనం పొందిన వికలాంగుడు గద్దె తంబి ఆనందబాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ సమయంలో తనకు ఉచితంగా వాహనం అందజేయడం నిజంగా నమ్మలేకపోతున్నానని, మానవత్వం ఉన్న అధికారులు ఉన్నారంటే నమ్మేవాడిని కాదని.. కానీ జిల్లా కలెక్టర్ స్పందించిన తీరు చూసి మానవత్వం కలిగిన అధికారులు ఉన్నారని నమ్ముతున్నానని తంబి అన్నారు.

# అభివృద్ధిలో అధికారుల భాగస్వామ్యం అత్యంత కీలకం

(మొదటిపేజీ తరువాయి)

వినియోగించుకొని జిల్లాను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదామని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే లక్ష్యంతో సోమవారం తిరువూరులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ అనంతరం పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశలు మీడియా ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 అమలుతో మన రాష్ట్రాన్ని దేశంలోనే మంచి గుర్తింపు తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందించి, అమలుచేస్తున్నా రన్నారు. పేదరికాన్ని రూపుమాపేందుకు ఇటీవల పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ భాగస్వామ్యం) విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. పీ4లో భాగస్వాములయ్యేందుకు అనేకమంది మార్గదర్శులు సిద్ధంగా ఉన్నప్పటికీ, వారిని చైతన్యవంతులను చేయడంలో అధికారుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఆర్థికంగా ఉన్నతస్థాయిలో ఉన్నవారు పేద వర్గాలకు అందించే సహాయం పూర్తిస్థాయిలో సద్వినియోగమవుతుందని భావిస్తే సహాయం చేసేందుకు వెనుకాడరన్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమం ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలుగువారితో పాటు అనేకమంది ప్రవాస భారతీయులు ముందుకొచ్చి గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగస్వాములైన సంఘటనలను మరువలేమన్నారు. ఇదే స్ఫూర్తితో పీ4 విధానాన్ని అమలుచేస్తే పేదరికం నిర్మూలించడంలో సత్ఫలితాలను సాధించగలుగుతామన్నారు. ఒక మార్గదర్శి తన శక్తిమేరకు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని స్వయంగా వారే ఆర్థిక, ఇతర సహాయం ఎక్కడా దుర్వినియోగం కాదనే స్పష్టమైన సందేశం మార్గదర్శకులకు అందించగలిగితే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామని.. ఈ దిశగా ప్రతి అధికారి తనవంతు కృషిచేయాలని అధికారులను కోరుతున్నామన్నారు. తిరువూరు పరిసర ప్రాంతాల్లో అత్యంత విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకుంటే ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆ దిశగా ఆలోచన చేస్తున్నామని ఎంపీ శివనాథ్ తెలిపారు. కట్టలేరు వంతెన నిర్మాణం, ఆర్ అండ్ బీ, అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలుచేసి శ్రామికులు ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనం పొందేలా పనులు నిర్వహించాలని అధికారులను ఆదేశించామన్నారు. తాగునీరు, సాగునీరుకు ఇబ్బంది కలగకుండా భూగర్భ జలాలను పెంపొందించేందుకు అదేవిధంగా పంట పొలాల్లో పంట కుంటల నిర్మాణాలను చేపట్టాలని సూచించామని కేశినేని శివనాథ్ తెలిపారు.

**చిత్తశుద్ధితో సేవలందించాలి: ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**

స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వెనుకబడిన తిరువూరు నియోజకవర్గ ప్రాంత ప్రజలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించిందన్నారు. తిరువూరు ప్రాంతంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు మెరుగైన జీవన పరిస్థితులను కల్పించాలనే లక్ష్యంతో ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. ప్రజలకు పారదర్శకమైన సేవలందించి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడంలో అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో సేవలందించాలని కోరుతున్నామన్నారు. ఆర్ అండ్ బీ రహదారుల పనులు సత్వరం పూర్తిచేసేలా అధికారులు చొరవచూపాలన్నారు.

## టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షల తేదీలను ప్రకటించిన రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు

**విజయవాడ మేజర్ న్యూస్ :** టైప్‌రైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షల తేదీలను ప్రకటించినట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు కార్యదర్శి జి.వి.రామచంద్ర రావు, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ హ్యాండ్ పరీక్షను ఈ ఏడాది జూలై 12, 13వ తేదీలలో, టైప్ రైటింగ్ పరీక్షను, ఈ ఏడాది జూలై 19, 20 వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను మే నెల చివరి వారంలో జారీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. పూర్తి వివరాలు, పరీక్షలకు సంబంధించిన తాజా సమాచారం కొరకు అభ్యర్థులు రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు, మంగళగిరి, అధికారిక వెబ్ సైట్ http://apsbtet.ap.gov.in/#!/index/Home Notifications.ను సందర్శించాలని జి.వి.రామచంద్ర రావు కోరారు.

## కలెక్టరేట్‌లో 100 అర్జీల స్వీకరణ

**విజయవాడ మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం తిరువూరులో జర్గగా.. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో కూడా ప్రజల నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అర్జీలు స్వీకరించారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం మొత్తం 100 అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 37 అర్జీలు రాగా, పోలీసు శాఖకు సంబంధించి 16 అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్‌కు 7, పురపాలక శాఖకు 6, సర్వే శాఖకు 6 అర్జీలు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి మూడు అర్జీలు రాగా పౌర సరఫరాలు, ఫైబర్ నెట్, వైద్య ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. వయోజన విద్య, విద్యుత్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, డీఆర్‌డీఏ, విద్య, ఉపాధి, ఎండోమెంట్స్, మత్స్య, ఇరిగేషన్, లీడ్ బ్యాంక్ మేనేజర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, రహదారులు-భవనాలు, రిజిస్ట్రేషన్స్-స్టాంప్స్, గ్రామీణ నీటి సరఫరా, సైనిక సంక్షేమం విభాగాలకు ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి.

## చీటింగ్ కేసులో నిందితునికి మూడు ఏళ్ల జైలుశిక్ష, జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ జిల్లా, పోలీసు కమిషనరేట్ పరిధిలోని భవానిపురం పోలీసు స్టేషన్ లో నమోదైన కేసులో నిందితుడైన విజయవాడ విద్యాధరపురం ఏరియాకు చెందిన చింతపల్లి శ్రీరామ్ (39) పై నేరం ఋజువైనందున సోమవారం చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ బి.రాధా రాణి నిందితునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఫిర్యాది భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యాధరపురం ఏరియాలో తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు, ఫిర్యాది ఇంటి సమీపంలోని శ్రీరామ్ అనే వ్యక్తి ఫిర్యాది ఇంట్లో నమ్మకంగా పనిచేస్తూ అవసరమైన సమయంలో వాళ్ళ వెండి బంగారపు వస్తువులను తాకట్టు పెట్టి డబ్బులు తీసుకురావడం మళ్లి డబ్బులు కట్టినప్పుడు వస్తువులను తీసుకురావడం చేసేవాడని,ఈ క్రమంలో 2018 ఆగస్టు నెలలో ఫిర్యాది వాళ్లకు డబ్బులు అవసరం అయ్యి ఎప్పటిలాగానే బంగారం, వెండి వస్తువులను శ్రీరామ్ కు ఇచ్చి తాకట్టు పెట్టి డబ్బులు తీసుకురమ్మని చెప్పగా ఆ బంగారపు, వెండి వస్తువులను తీయనుకుని వెళ్లినట్లు అడిగితే రేపు మాపు అంటూ తప్పించుకుని తిరుగుతున్నట్లు, నమ్మకంగా 10 లక్షల రూపాయల విలువైన వస్తువులను తీసుకుని డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన శ్రీరామ్ పై విచారించి తగు న్యాయం చేయవలసిందిగా భవానీపురం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించడమైనది. దర్యాప్తులో భాగంగా ఎస్.ఐ.కి రాబడిన సమాచారం మేరకు ది.03-07-2019వ తేదిన చింతపల్లి శ్రీరామ్‌ను అరెస్టు చేసి, కోర్టు లో ప్రవేశపెట్టడం జరిగింది. విచారణ అనంతరం నిందితుడైన విజయవాడ విద్యాధరపురం ఏరియాకు చెందిన చింతపల్లి శ్రీరామ్ (39 సం.రాలు) పై నేరం ఋజువైనందున ది.12-05-2025 వ తేదీన చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ బి. రాధా రాణి నిందితునికి 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.10,000ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.శివ ప్రసాద్, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు, ప్రస్తుత భవానీపురం ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర రావు,, సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 07 మంది సాక్షులను విచారించడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు "77" ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ నేపధ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 77 ఫిర్యాదులపై బాధితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాదాలకు, నగదు



లావాదేవీలకు సంబంధించినవి 40, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 06, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 05, దొంగతనాలకు సంబంధించినవి 03, కొట్లాటకు సంబంధించినవి 09,



ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 14, మొత్తం 77 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

# తిరువూరు అష్టలక్ష్మీ దేవాలయంలో ఎంపీ చిన్ని ప్రత్యేక పూజలు





**తిరువూరు మేజర్ న్యూస్ :** తిరువూరు పట్టణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండలంలో కలెక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో జరిగిన తిరువూరు డివిజన్ స్థాయి ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, పట్టణంలోని కనకా రెసిడెన్సీలో నిర్వహించిన తెలుగుదేశం కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొనేందుకు సోమవారం విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ కు కల్లూరు క్రాస్ రోడ్డు వద్ద తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కల్లూరు నుంచి తిరువూరు వరకు భారీగా కార్లతో ర్యాలీ నిర్వహించారు. పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొనటానికి ముందుగా ఎంపి కేశినేని శివనాథ్ శ్రీ మహాలక్ష్మీ సహిత అష్టలక్ష్మీ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై వుండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో తిరువూరు టౌన్ టిడిపి ప్రెసిడెంట్ బొమ్మసాని ఉమమహేశ్వరరావు, ఎపి స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్తు, తిరువూరు మండల పార్టీ అధ్యక్షుడు వెదురు వెంకట నరసి రెడ్డి, గంపల గూడెం మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి, ఎ.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డికృష్ణారెడ్డి, ఎన్.టి.ఆర్. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, ఎన్.టి.ఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మాదల హరికృష్ణ, గంపల గూడెం తెలుగుయువత అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ, (ఎమ్.ఆర్.కె)టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దె), సూరపనేని జయసింహ, టిడిపి నాయకులు సుంకర కృష్ణమోహన్, తాళ్లూరి రామారావు, పుల్లయ్య చౌదరి, మాజీ ఎంపిపి గద్దె వెంకన్నలతో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించిన క్రీడాకారిణి 'చైత్రదీపిక'ను అభినందించి మరిన్ని పతకాలు సాధించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆర్టిస్టిక్ పోటీల్లో ఎన్నో పతకాలను సాధించిన 'చైత్ర దీపిక'ను విజయవాడ మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర హెచ్. ఎం సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయం లో అభినందించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఎన్ఎస్ఎం స్కూల్లో 10వ తరగతి చదువుతున్న చైత్ర ఇటీవల తైవాన్‌లో జరిగిన తైవాన్ ఆర్టిస్టిక్ రోలరు స్కేటింగ్ ఓపెన్ కాపిటిషన్స్‌లో చైత్రదీపిక భారత జట్టు కు పలు విభాగాలులో ప్రాతినిత్యం వహించి, పెయిర్ స్కేటింగ్ విబాగంలో బంగారు పతకం, ఇన్ లైన్ విభాగంలో కాంస్య పతకం, కపుల్ డాన్స్ విబాగంలో రజత పతకాలు సాధించి, భారతదేశం తరుపున స్కేటింగ్‌లో ఆరు దేశాలకు (ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, జపాన్, కొరియా, ఇటలీ, సింగపూర్) దీటైన పోటీ యిచ్చి మూడు పతకాలు సాధించి దేశానికి ఏంతో పేరు తీసుకొంచింది. గతంలో చైనాలో జరిగిన 19వ ఆసియన్ రోలరు స్కేటింగ్ ఛాంపియన్షిప్ (వరల్డ్ స్కేటింగ్ అసోసియేషన్) లో కూడా భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించి పెయిర్ స్కేటింగ్ లో బంగారు పతకం సాధించి దేశానికి ఏంతో పేరు తీసుకొంచింది. దక్షిణ కొరియా లో జులై 20 నుంచి 30వ తేదీ వరకు జరిగే 20వ ఏషియన్ రోలరు స్కేటింగ్ ఛాంపియన్షిప్ నకు చైత్రదీపిక ఎంపికైనందుకు విజయవాడ మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర చైత్రదీపిక ను అభినందించి దేశానికి భవిష్యత్తులో మరిఎన్నో పతకాలు సాధించాలని కోరారు.

# రూ.కోటి ఉపకార వేతనాలు పంపిణీ చేయడం అభినందనీయం

## డాక్టర్ షేక్ సులేమాన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు దాతలు కోటి రూపాయల ఉపకార వేతనాలు పంపిణీ చేయడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అక్కడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ షేక్ సులేమాన్ ప్రశంసించారు. వేద విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన పేర్కొన్నారు. కాలేజ్ మెంటార్ ఆధ్వర్యంలో ఇండియాలోనే మొట్టమొదటి స్కాలర్ షిప్ ఫెయిర్ ను విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో టెస్ట్ నిర్వహించి ఉత్తమప్రతిభ చూపిన విద్యార్థులకు సుమారు కోటి రూపాయల మేర స్కాలర్ షిప్ లను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అక్కడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ షేక్ సులేమాన్ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేసి అనంతరం ప్రసంగించారు. ఇంటర్ తరువాత అనేక ఉపాధి అవకాశాల కోర్సులు కూడా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు చదువులలో రాణించి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛంద సంస్థలు కళాశాల యాజమాన్యాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆదిత్య యూనివర్సిటీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా పెద్ద మొత్తంలో స్కాలర్ షిప్‌లు అందచేస్తున్నారని కాలేజ్ మెంటార్ సంస్థను అభినందించారు. ఒక ప్రైవేట్ సంస్థ ఈ స్థాయి లో కార్యక్రమం చేయడం ముదావహమని అన్నారు. అంతేకాక బెస్ట్ యూనివర్సిటీ లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విద్యార్థులకు వారికీ కావాల్సిన యూనివర్సిటీ ని ఎంపిక చేసుకునే అవకాశం కల్పించారని చెప్పారు. తోలి సంవత్సరంలోనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ముమ్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలనీ సూచించారు. ఇంటర్ విద్యార్థులు తమ ఫ్యూచర్ కోసం ఏ యూనివర్సిటీ బాగుంటుందో మంచి నిర్ణయం తీసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కాలేజ్ మెంటార్ సంస్థ కో- ఫౌండర్ కృష్ణ గోళ్లమూడి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి, సూర్యవంశీలతో కలసి స్టార్ట్ అప్ కంపెనీ ప్రారంభించి కాలేజ్ మెంటార్ అప్లికేషన్ రూపొందించామని వెల్లడించారు. ఈ అప్ ద్వారా 8 వ తరగతి నుండి 12 వ తరగతి విద్యార్థులకు కావాల్సిన విద్యాపరమైన అంశాలు, కాలేజెస్, కెరీర్, ప్రొఫైల్స్, ఇన్ఫర్మేషన్‌ను ఈ అప్ ద్వారా తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. కాలేజ్ మెంటార్ ద్వారా కళాశాల మార్గదర్శకత్వం, కెరియర్ గైడెన్స్, ప్రస్తుత జనరేషన్ కు తగ్గట్టుగా రూపొందించామని పేర్కొన్నారు. విద్యార్థులకు స్కిల్స్ కు తగ్గట్లుగా ఈ కోర్స్ బెస్ట్ అనేది తెలియాచేసి వారికీ మంచి కెరియర్ అందిచడమే తమ లక్ష్యమని వెల్లడించారు.



## వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవంలో హైకోర్టు న్యాయమూర్తి దంపతులు

**పామర్రు మే 12 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన కళ్యాణ వేడుకలలో హైకోర్టు న్యాయమూర్తి బి.కృష్ణ మోహన్ సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు న్యాయమూర్తి దంపతులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ 11వ అడిషనల్ జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం, సబ్ జడ్జి వి.వాసుదేవ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి తదితరులు పాల్గొన్నారు. పామర్రు ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



**తోట్లవల్లూరు మే 12 మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వల్లూరుపాలెం గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృమూర్తులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం చేతుల మీదుగా మాతృమూర్తులకు పండ్లు, దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడపాటి గిరిబాబు, హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, సేవా సంస్థ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మక్కిన శివ సుబ్రహ్మణ్యం, వల్లూరుపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు ఆచంట కోటేశ్వరరావు, గరికపర్రు గ్రామ సర్పంచ్ వీరంకి వరహాలరావు, ఎంపీటీసీ సభ్యులు నర్రా అప్పారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడే వాసు, గ్రామ పార్టీ సీనియర్ నేతలు చిట్టిబొమ్మ వెంకట శివరావు, పంచాయతీ వార్డు సభ్యులు బడుగు రవిప్రసాద్, జుజ్జువరపు సద్గుణరావు, మద్దాలి సుబ్బారావు, బడుగు జగన్, పోతురాజు, జుజ్జువరపు రాజేష్, గుంటూరు నాగరాజు, వస్తాది సూర్యనారాయణ, జుజ్జువరపు ఇస్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

## పిన్నమనేనిను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే



**ఎ.కొండూరు మేజర్ న్యూస్ :** ఇటీవల ప్రమాదంలో గాయపడి కాలికి సర్జరీ చేయించుకున్న ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు పిన్నమనేని శ్రీనివాసరావు (అబ్బు)ను సోమవారం ఎంపి కేశినేని శివ నాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పరామర్శించారు. తిరువూరుపట్టణంలో పబ్లిక్ గ్రీవెన్స్, కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు తిరుపూరుకి విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ కృష్ణారావు పాలెంలో నివాసం వుంటున్న పిన్నమనేని శ్రీనివాసరావును ఆయన నివాసంలో కలిశారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయం లో ఎలాంటి ఆశ్రద్ద వహించవద్దని, ఎక్కడ చికిత్స తీసుకుంటు న్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999